


ఆ మేడ చుట్టూతా పెద్ద కాంపౌండ్ వుంది. మొన్న మొన్నటి వరకూ పాడుబడి వున్న ఆ మేడకి ఒక్కసారిగా మరామ్మత్తులు మొదలయినవి. నౌకర్లూ, చాకర్లూ, ఉప్పరి పనివాళ్లూ సందడిగా తిరుగుతున్నారు, కొన్నాళ్లకి పాడుబడ్డ ఆ మేడ సరికొత్త భవనంగా మారిపోయింది. కాని అంత విశాలంగా వున్న ఆ కాంపౌండ్‌లో ఒక్క చెట్టైనా లేక పోవడం కాస్త లోపమే అయినా, ఆ వీధిలో వాళ్లకి అన్నాళ్లు పాడుబడ్డ ఆ మేడ బాగుపడడం కాస్త ఉత్సాహాన్నే కల్గించింది! కాని, ఎప్పుడూ ఆ ఇంటి కాంపౌండ్‌లో నౌకర్లూ చాకర్లూ తిరగడమే తప్ప ఆ ఇంట్లో నివాసం చేయడానికి రాక పోవడం ఆ వీధి వాళ్లకి కాస్త ఆశ్చర్యాన్నే కల్గించింది.

సరిగ్గా ఆ మేడకి ఎదురుగా డాక్టర్ శ్రీపతి వుంటాడు. శ్రీపతి ఆనాడు రోగుల్ని పరీక్షచేసి వాష్ బేసిన్‌లో చేతులు కడుక్కుంటూ తన వరండా మెష్‌లో నుంచి అవతలికి చూశాడు. ఇన్నాళ్లూ పాడుబడ్డ ఆమేడ ఒక్కసారిగా ఆయిల్ పెయింట్స్ వేసికొంటూ వుండడం అతనికి ఆశ్చర్యాన్ని కల్గించింది. 'ఈ దయ్యాల కొంపని ఎవరు కొన్నారబ్బా'! అని మనస్సులోనే అనుకొన్నాడు డాక్టర్ శ్రీపతి!

శ్రీపతి డాబా పక్కగా హనుమదాలయం పూజారి శ్రీమాన్ తిరివేంగళాచార్యులవారి పెంకుటిల్లు. ఆనాడుదయం ముంగిట్లో ఎవరికో ముహూర్తం పెట్టుతూ శ్రీమాన్ ఆచార్యులవారు దారంతో చెవులకి గుంజి కట్టుకొన్న సులోచనాల్లోంచి వీధిలోకి చూశాడు! చిత్రం! తానిన్నాళ్లు దయ్యాలకొంప అని ప్రచారంచేసిన మేడ కొత్తమేడగా మారిపోతోంది! శ్రీమాన్ ఆచార్యులవారు గోష్పాదమంత పిలకజుట్టు ముడివిప్పి ఒక్కసారిగా తెగబారెడు వెంట్రుకల్ని ఝాడించి, మళ్లీ ఒక్క వెంట్రుకకూడా బయటికి రాకుండా ముడివేసికొన్నారు ఆశ్చర్యంతో!

డాక్టరుగారి డాబాకి మరోపక్కనవున్న చిన్నమేడ కింది వరండాలో మేర రంగయ్య సింగర్‌మిషన్ కాళ్లతో తొక్కుతూ మిషన్ సూదిమీద దృష్టినిలిపిన్నీ ఎందుకో ఒకసారి వీధిలోకి చూడ్డం, ఆ పాడుపడ్డ మేడ రంగులు మార్చుకొని కొత్తదిగా మారి పోవడం గమనించడం, ఆశ్చర్యపడి పోవడం, మళ్లీ తనదృష్టిని, పైకి కిందికి కదుల్తున్న మిషన్ సూదిమీదికి తిప్పుకోవడం చేశాడు!

మేర రంగయ్య వరండామీదున్న మేడ గదిలో రాజశేఖరం కాలేజీలో బి. ఏ. చదువుతున్నాడు. ఆనాడుదయమేలేచి బ్రష్‌మీదికి తెల్లని టూత్‌పేస్ట్ వేసికొని పళ్లు తోముకొంటూ ముందుకిటికీ తెరిచి చూశాడు. ఇంకేముంది ? దయ్యాలకొంప ధగధగా మెరిసిపోయే ప్రయత్నంలో వుంది!

డాక్టరు శ్రీపతి. పూజారి తిరువేంగళాచార్యులూ, మేర రంగయ్యా, స్టూడెంటు రాజశేఖరమూ ఆనాటినుంచి ఆ ఇంటి మరామత్తుల్ని శ్రద్ధగా రోజూ పరిశీలిస్తున్నారు. రోజురోజుకీ ఆ ఇల్లు శోభాయమానంగా మారుతోంది. కాని ఎన్నాళ్లకీ ఆ ఇంట్లోకి రావాల్సిన మనుష్యులు రాక పోవడం మరి కాస్త ఆశ్చర్యాన్ని కల్గించింది వాళ్లకి!

ఓనాడు సాయంత్రం సూర్యుడు రోజూటి లాగానే అస్తమించాడు. ఎలెక్ట్రిసిటి ఆగి పోవడంవల్ల ఇంకా లైట్లు వెలగలేదు. మేర రంగయ్య బట్టలన్నీ ఓ పెట్టెలోకి సర్దుకొని ఆ పెట్టెని, కుట్టుమిషన్నీ

లోపలిగదిలో సర్దుకొని బైటికు వచ్చాడు. అప్పుడతనికళ్ళు ఆ మేడమీది బాల్కనీలోకి వెళ్ళినయి! అంతే అతనిచూపు అలాగే నిలిచిపోయింది.

అదేనాడు డాక్టర్ శ్రీపతి పేషెంట్లెవరూ లేకపోవడంతో చల్లగాలి పీలుద్దామని ముందుతోట్లో విహరిస్తున్నాడు! అంతే! ఆ అనురసంధ్యలో ఆయనకళ్ళు ఆ మేడమీద బాల్కనీలో నిల్చున్న వ్యక్తిమీద నిలిచిపోయినవి!

అర్జంటుగా హనుమదాలయానికి బయలుదేరబోతున్న పూజారి తిరువేంగళాచార్యులవారు సులోచనాల్లోంచి తన చర్మచక్షువుల దృక్కుని ఆమేడమీది బాల్కనీలో నిల్చున్న వ్యక్తిమీద నిలిపేశాడు.

స్టూడెంట్ రాజశేఖరం ఆలస్యంగా అప్పుడే గూటికిచేరి ముందు కిటికీలోంచి ముందుకి చూసి, చూపులకి సార్థకత లభించినందుకు ఈలవేసి తన ఉత్సాహాన్ని ప్రదర్శించారు!

లైట్లు వెలిగినవి!

బాల్కనీలోనివ్యక్తి లోపలికి వెళ్ళిపోవడం జరిగింది.

ఎవరావ్యక్తి ?!'

ఆ నలుగురి మనసుల్లోనూ ఆ రాత్రి అదే ప్రశ్న పదేపదే తలెత్తింది! డాక్టరు శ్రీపతికి చచ్చి స్వర్గానవున్న తన భార్య జ్ఞాపకం వచ్చింది!

తిరువేంగళాచార్యుల వారికి కీర్తిశేషులైన తన ముగ్గురు భార్యల్లోనూ మూడో భార్య పుత్తడిబొమ్మ ఆండాళమ్మ జ్ఞాపకానికి వచ్చింది!

మేర రంగయ్యకి చచ్చిపోయిన తన మేనగోడలు రత్తి జ్ఞాపకం వచ్చింది.

కాని స్టూడెంట్ రాజశేఖరానికి మాత్రం ఎవరూ జ్ఞాపకానికి రాలేదు! ఆ బాల్కనీలో కనబడ్డ ఆమే అతనికి ఆ రాత్రంతా జ్ఞాపకానికి వచ్చింది! ఓహ్! ఆమె తనకి ప్రియురాలవుతే! ఛీ! ఛీ! ప్రియురాలేమిటి?! ఆమె తనకి భార్యే కావాలి! భార్య అవుతే ఆమెతోపాటు ఆ మేడా దక్కుతుంది తనకు!

'ఎంత అందంగా వుంది ఆమె! అ మనుగారం! ఆ సౌకుమార్యం! ఆ గాంభీర్యం! నిజంగా లైట్లులేని ఆ సమయంలో ఆ మేడ మొత్తానికి దీపంలా వెలిగి పోయిందావిడ!' ఇంచుమించు ఆ నలుగురూ ఆమెని చూశాక ఆ రాత్రి ఇలాగే అనుకొన్నారు.

ఎంతో కాలం గడిచాక కాని ఆ రాత్రి తెల్లవారలేదు!

తెల్లవారగానే డాక్టర్ శ్రీపతి పెంద్రుకల్ని బ్రష్ చేసికొని ఒక పాతగుడ్డ పేలిక తీసికొని కాంపౌండ్ బైటికి వచ్చి తన గేటుకి తగిలించుకొన్న 'డాక్టర్ శ్రీపతి. జి. సి. ఐ. ఎమ్.' అన్న బోర్డుని శుభ్రంగా తుడిచి లోపలికి వెళ్ళాడు. ఆ తర్వాత ఫుల్ సూట్‌లో రోజటి కన్నా వో అరగంట ముందుగానే వరండాలోకి వచ్చి కూర్చున్నాడు.

పూజారి తిరువేంగళాచార్యులు కూడా ఉదయమే లేచి తన ఇంటి ముందు నాలుగు మేకులు కొట్టి నిలిపిన అట్టముక్క మీద ఇదివరకే వున్న అక్షరాల్ని మళ్ళీ ఒకసారి సుద్ద ముక్కతో దిద్దాడు! 'జోస్యుల తిరువేంగళాచార్యులు. భూత ప్రేత పిశాచాల బాధ నిర్మూలించడానికి సంప్రదించండి.' ఇవీ ఆ అక్షరాలు!

మేర రంగయ్య తెల్లటి కొత్త పైజామా, గళ్ళ ఫుల్‌షర్టు వేసికొని తన మిషన్‌ని బాగా తుడుచుకొని కూర్చున్నాడు వరండాలో!

స్టూడెంట్ రాజశేఖరం వీళ్ళందరిలా పొద్దున్నే లేవలేక పోయినా, నిద్ర లేచాక మాత్రం అందంగా పక్క సర్దుకొని, గదిలో వున్న అందమైన కాలెండర్లని అందంగా అమర్చి కాలకృత్యాలు తీర్చుకొని చక్కా ముస్తాబై ముందుగోడకున్న కిటికీ తలుపుల్ని తెరిచాడు!

కాని వీళ్ళు నలుగురూ ఇలా తయారయి ఆ మేడమీది మగువకోసం కాపలా వేశారనే విషయం, పాపం ఆ అమాయకురాలికి తెలీదు! ఆమె ఉదయం ఎనిమిదిన్నర ప్రాంతంలో తన బాల్కనీలోకి వచ్చింది! అంతే ఎనిమిది కళ్ళల్లోంచి పదునైన చూపులు వచ్చి ఆమెని గుచ్చుకొన్నవి! ఆమె కూడా వాళ్ళందర్నీ చూసింది.

'జోస్యుల తిరువేంగళాచార్యులు ...' భలేగావుందిబోర్డు! బహుశః ఆ కూర్చున్న ఆయనే అయివుంటాడు! తెల్లని పెంద్రుకల పిగముడి! అందులో ఓ గన్నేరు పువ్వు! బొట్రమీద విష్ణుపాదాలు! ఆ సులోచనాల్లోనుంచి ఆయన చూపులు భూతద్దంలోంచి ఎండ కిరణాల్లా తనని చురుక్కు మనిపిస్తున్నవి!'

'డాక్టరు శ్రీపతి ... ' బోర్డు నీటుగా వుంది. ఆ వరాండాలో వున్నాయనే నేమో ఆ డాక్టరు! రోల్డుగోల్డు రిమ్ కళ్ళద్దాల్లోనుంచి తననే పరికిస్తున్నాడు! నాః భయ్యా పడిలో పడ్డట్టున్నాడు! పేషెంట్లు ఎవరూ రాలేదా ఏం? అందరు డాక్టర్లలా తెల్ల వోవర్‌కోట్ వేసికోకుండ కంపెనీ మేనేజర్లా ఈయన ఫుల్‌సూట్‌లో వున్నాడేం చెప్మా! ఈయన ఇంటిముందు పూలచెట్లు బలేగా వున్నయ్యే! ఆ ఎర్ర పూలమొక్క బలేగావుంది! ఏం మొక్కో అది!

పక్కన ఇతనెవరో టైలర్! బలే! కొత్త పైజామా కొత్త చొక్కా తొడుక్కొని మిషన్‌ముందు కూర్చున్నాడు! ఆయిల్ అంటదూ! ఎవడిపిచ్చి వాడి కానందం!

ఆ పైగదిలో అబ్బాయి నిన్న తనను చూడగానే కీప్‌మని ఒక్కసారి ఈలవేశాడు! తప్పక అతను కాలేజీ కొంటె కుఱ్రాడయి వుంటాడు!

ఇలా ఆమె ఆ నలుగుర్నీ పరీక్షిస్తుంటే ఆ నలుగురు ఆమెని పరీక్షిస్తున్నారు.

'ఈమె ఇలా తెల్లచీరె కట్టుకొందేం?' ప్రశ్నించు కొన్నాడు డాక్టర్.

'ఇలా తిలకంలేకుండా వుందే ఈమె?' అనుకొన్నాడు మేర రంగయ్య.

'బొట్టుదిద్దుకోకపోవడం, తెల్లచీరె కట్టుకోవడంతోనే ఆపింది ఈమె! పకేశి విధవ కాస్తనయం కాదూ!' అని ఆచార్యుల వారనుకొన్నారు.

'అచ్చు చుట్టరికాలో జయంతిలా వుంది. ఓహ్! ఏంబ్యూటీ' అనుకొన్నాడు రాజశేఖరమ్.

ఆమేడముందు కాంపౌండ్‌లో తిరుగుతున్న నౌకర్ని పిలిచి

'ఏహదొరలేడా నాయనా!' అని అడిగాడు.

'మాకు దొరలేదు గిరాలేదు పోవయ్యా బాపనయ్యా!' అని కసురుకొన్నాడు వాడు.

ఆచార్యులు ఆ ఇంటి నౌఖరుతో మాట్లాడం మేడనిహాది భామతోపాటు వీధిలోని తక్కిన ముగ్గురున్నూ గమనించారు.


ఆపరేషన్ లేకుండా!

**స్త్రీ సంజీవి నెం. 1**
**సంతానపరిమితికి**

సంతాన పరిమితి సులభము. సాధ్యము. ఈ ఔషధం మన మహా ఋషులు లేనాడో వివరించిన మూలికా యోగములలో వేదత్వవరము, అతి ముఖ్యమున్నైన మహాయోగము. ఆరోగ్యభంగ మేమాత్రం లేదు. ఔషధ సేవ 3 రోజులు మాత్రం. పథ్యం లేదు. సంతానం కలుగదు. 10 సంవత్సరముల నుండి, వైద్య సోదర, సోదరీమణులచే ప్రస్తుతింపబడుచున్న దివ్యౌషధం.
వెల: రు. 10–00 పోస్టేజి ప్యాకింగ్ అదనం.

**శ్రీనాగార్జున మూలికా కుటీరం,**
రైల్వే స్టేషన్ వద్ద,
రామాలయం వీధి, తెనాలి-2.

వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్



నెలకు రు. 10/- వంతున సులభముగా చెల్లించి రు. 320 వెలగల ప్రపంచ ఖ్యాతిగల ఫిలిప్స్ పోర్టబుల్ 3 బ్యాండ్స్, ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్లు పొందండి. వివరములకు:

ATLAS CO., (APW-M22)
Box No. 1329, Delhi-6.

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. "Palitari" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవానిని నల్లవిగామార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న సొమ్ము వాపసు. ధర రు. 10/-

Sri Krishna Chandra Vaidya
(APH) P. O. Katrisarai (Gaya)

# కథ అడ్డంతిరిగింది

'ఆ భామ నౌకరుతో ఏం మాట్లాడేడు ఈ ఆచార్యులు' అని ఆ ముగ్గురూ మనసుల్లో మథనపడిపోయారు.

ఆ సాయంత్రం డాక్టర్ శ్రీపతి ఆచార్యులవారిని పిలిపించి, ఒక విహారా కిళ్లీ తెప్పించి యిచ్చి అవి యివీ మాట్లాడి చివరకు అసలు విషయం అడిగాడు మెల్లగా... తనకేమీ పట్టనట్లు!

డాక్టర్ అసలు విషయం అడగ్గానే ఆచార్యులు తకీమని సమాధానం చెప్పాడు.

'ఆమెకంటే! ఆమెకి మొగుడూలేడూ గిగుడూలేడు. మాత్స వైధవ్యమండీ పాపం! అందులోనూ రాత్రల్లో ఆ దయ్యాల కొంపలో ఒక్కత్తే పడుకోందా; దానో ఏదో పిశాచం ఆవహించిందట! నా ఇంటి ముందరి బోర్డు చూసిందేమో! అందుకని నాకోసం కబురు పంపిస్తే వెళ్లాను!'

'మరి ఇంట్లోకి వెళ్ళలేదుకదండి!'

'పోతే విహారదంతా గమనిస్తూనే కూర్చున్నారా' తాను తప్ప మరెవ్వరూ ఆభామని చూడ్డంలేదనుకొన్న ఆచార్యులవారికి నిరుత్సాహం కమ్మి డాక్టరుని అలా అడిగారు.

తన ప్రశ్నలోని అంతరార్థం ఇంకా స్పష్టంగా అర్థం కాకుండా ఉండగలందులకు డాక్టరు విషయం మార్చి మాట్లాడి ఆయున్ని పంపించాడు. మొత్తానికి ఆ సాయంకాలంకల్లా ఆచార్యుల వారి వల్ల మేడమీది భామనిగురించి డాక్టరుగారు విన్నవే మేర రంగయ్య, స్టూడెంట్ రాజశేఖరమూ విన్నారు. ఆచార్యుల అదృష్టానికి ఈర్ష్యపడ్డారుకూడా! మర్నాడుదయం ఆమె షికార్‌కి బయలుదేరింది. ఆమె తనగేటుదాటి వీధిదాటి డాక్టరుగారి గేటుముందర కాస్సేపు ఆగింది డాక్టరుగారు ఏదోపనివున్నట్లుగా తన గేటుదగ్గరకు వచ్చారు! వాళ్లిద్దరి సామీప్యం తక్కిన ముగ్గురికీ అనుమానాన్ని కల్గించింది.

ఆమెకదలి ముందుకి వెళ్లిపోయింది!

ఆమె అలా వెళ్ళిందోలేదో ఆచార్యులిలా వచ్చాడు పిలకజుట్టులోని కుసుమాన్ని సర్దుకొంటూ!

'డాక్టరుగారూ! ఏమిటండీ మాట్లాడుతున్నారు ఆ భామతో?' తన కుతూహలాన్ని దాచుకోందామని విఫలప్రయత్నం చేస్తూ అడిగాడు.

'ఆ! ఏముంది! డాక్టరూ పేషెంటూ సంబంధం! ఆమె రోజురోజుకీ తెల్లబడుతోందట! నీరసంగాకూడా వుంటోందట! ఇదే విషయానికిగాను ఆమె కన్సల్టుచేస్తే ఐదురూపాయలు తీసుకొని 'డి విటమిన్ డిఫిషియన్సీ' అని చెప్పి కాస్త రోజూ సూర్యుడి వెల్తురిలో షికార్ కొట్టినస్తే మంచిదనీ, జబ్బుఉండదనీ చెప్పాను!' నిర్లిప్తంగా అన్నాడు శ్రీపతి!

ఈ మాటలు విన్న ఆచార్యుల కీ ఆచార్యులద్వారా విన్న మేర రంగయ్యకీ, స్టూడెంట్ రాజశేఖరానికీ గుండెల్లో గుచ్చినట్లయింది.

ఆ మర్నాడుదయం ఆమె షికార్‌కెళ్తూ టయిలర్ వరండాముందు ఆగింది! తక్కిన ముగ్గురికీ ఆమె టయిలర్‌తో ఏదో మాట్లాడ్డం కన్పించింది!

'ఆమె నీతో ఏం మాట్లాడింది?' అని పైనవున్న రాజశేఖరమూ, దూరాన వున్న ఆచార్యులు రంగయ్యని సమీపించి అడిగారు.

గిలగిలా గింజుకున్నా మేర రంగయ్య వాళ్ళకి జరిగింది చెప్పలేదు!

అనాడు ఆదివారం! రాజశేఖరం కాలేజీకి వెళ్లనవసరంలేదు. మేర రంగయ్య మీద భరించరాని అనుమానం మొదలైంది వాళ్ళకి! ఇది ఇట్లా ఉండగా మేరరంగయ్య జేబూ గుడ్డలో కత్తెరా, టేపూ పెట్టుకొని అవి కనబడకుండా వాటిమీద నాలుగు బత్తాయిలూ పెట్టి కట్టుకొని ఆ భామ మేడలోకి వెళ్లాడు.

'ఈ రంగిగాడెంత అదృష్టవంతుడు!' అనుకొన్నారందరూ!

ఆచార్యులు వాణ్ణి రాగానే నిలేసి అడిగాడు జరిగిందేమిటో చెప్పమని!

'నేనామె బ్లౌజు బాగా లేదన్నాను. మరయితే ఏం చెయ్యాలి? అని ఆమె అడిగింది. మెషర్‌మెంట్స్ సరిగ్గా తీయించుకొని వి కట్ జాకెట్టు వేసికొంటే వెలిగిపోతారని చెప్పాను!'

'ఆ తర్వాత ఏమయింది?'

'ఏమయిందేమిటయ్యా ఆచార్యులూ! టేప్ తీసికొని ఆమె బ్లౌజుకి మెషర్

మొంట్స్ తీసికొన్నాను. ఇంకే చూడు ఎలా కుడతానో ఆ బొల్లిజాని! నా సామి రంగా!' అన్నాడు ఉత్సాహంగా మేర రంగయ్య. పై నుంచి రాజశేఖరం ఒదంతా వింటూ పండ్లు పటపటా కొరుకుతున్నాడు!

మేడ మీది భామ రాజశేఖరం పండ్లు కొరుక్కోవడం గమనించి నవ్వుకొంది. నిజానికి ఆమె ఈ నలుగురినీ గమనిస్తూనే వుంది. మేర రంగయ్య వంది వర్ధనం వీదులోకి బత్తాయిల్ని జార్చేసి లోపలికి వచ్చిన విషయమూ గమనించిందామె! అట్లాగే రోజా ఆచార్యులు తక్కిన ముగ్గుర్నీ కలుసుకొని వింతగా ప్రవర్తించడమూ, ఆ నాడు తన నౌకరిని 'మీ దొర లేరా' అని ప్రశ్నించడమూ కూడా గమనించింది!

ఆ నాడు సాయంకాలం వీధిలో రాజశేఖరంతో తన నౌకరేదో మాట్లాడుతూ వుండడం వాడికి అతనేదో సిగరెట్లు ఇవ్వడమూ కూడా ఆమె గమనించింది!

ఆమెతో పాటూ అందరూ ఆ విషయాన్ని గమనించారు కూడా!

ఆచార్యులు రాజశేఖరాన్ని అడిగాడు 'ఏమిటీ సంగతి' అని.

'ఆ, ఏం లేదు! రేపుదయం నన్నోకసారి రమ్మని కబురంపించింది ఆమె!' అన్నాడు నిర్లిప్తంగా.

ఆ విషయం విన్నాక నిన్నగాక మొన్న పుట్టిన ఆకుర్రాడి అదృష్టం తలుచుకొని అందరికీ తగని అసూయ కలిగింది.

మర్నాడు రానేవచ్చింది!

ఆమె షికారుకి వెళ్లివచ్చింది!

రాజశేఖరం గేటు తోసికొని లోపలికి వెళ్లాడు! అందరూ కుతూహలంగా చూస్తున్నారటువైపే!

'ఎప్పుడొస్తాడో రాజశేఖరం ?'

ఎంతసేపు చూసినా అతను రాలేదు!

చివరకి ఓ ఘంట అయ్యాక అతను బైటకువచ్చాడు!

కుతూహలం ఆపుకోలేక డాక్టరు కూడా బైటకువచ్చాడు!

మేడపైనుంచి అదంతా భామ చూస్తూనేవుంది!

జోస్యుల తిరువెంగళాచార్యులూ, మేర రంగయ్యా భామ కొంపొండుముందరే రాజశేఖరాన్ని పీకుతున్నారు లోలోపల ఏం జరిగిందో చెప్పమని!

అతనేం చెప్తాడోనని చెవులు రిక్కించుకొని సిద్ధంగావున్నాడు డాక్టర్ శ్రీపతి!

కాని ఆ కుర్రాడేమీ మాట్లాడలేదు! చివరకి ఊఁ ఊఁ అనికూడా అనలేదు పైనుంచి భామ అదంతా చూస్తూ




కొంచెము సేపు ముందు ఆమె ఎంతో ఎక్కువ దగ్గులో బాధపడిందంటే మీరు నమ్ముతారా? అప్పుడు ఆమె గ్లైకొడిన్ ను త్రాగింది. దానితో ఆమె దగ్గు త్వరగా తగ్గిపోయింది.

**దగ్గును అదుపులో పెట్టుటకు గ్లైకొడిన్ లా ఏమందూ పనిచేయదు!**

ఆధునిక వైద్య శాస్త్రరీత్యా అంగీకారము పొందిన గ్లైకొడిన్ యొక్క ఫార్ములా దగ్గును అన్ని పీడిత భాగముల నుండి ఎలా పోగొట్టి మీకు ఉపశమనము కలిగిస్తుందో చూడండి:



**గొంతుకలో—** కఫమును విరచీసి, గొంతుక గరగరలాడుటకు ఉపశమనము కలిగించును

**ఊపిరి తిత్తులలో—** అదుపడిన ద్రవములను, చీమును పలచబరిచి, దగ్గును అపును

**మెదడులో—** దగ్గు రిఫ్లెక్సును అదుపులో పెట్టును

**గుండెలో—** బిగుసుకు పోయిన నరములను సడలించి, ఊపిరి సలిపేలా చేయును



**గ్లైకొడిన్**

**టెర్పీన్ వసాకా**

దగ్గుకు అధికాధికముగా అమ్మకమగుచున్న యింటి మందు

అలెంబిక్ కెమికల్ వర్క్సు కంపెని లి., బరోడా-3

Alembic

everest/352a/ACW tl

తృప్తిగా నవ్వుకొంది!

'మేం ఇలాగే చేసుకొన్నామా?' నిష్ఠురంగా అడిగాడు ముసలి ఆచార్యులు పడుచు శేఖరాన్ని.

'నన్నెంత సేపు నిలబెట్టావు అనాడు? నే నావాడు చెప్పకపోతే గుచ్చిగుచ్చి అడిగి చెప్పించుకోలేదూ నువ్వు' అన్నాడు మేర రంగయ్య అక్కసుతో.

రాజశేఖరం పరధ్యానంగా వున్న డాక్టర్ శ్రీపతివైపు చూశాడు! చెప్పనా అన్నట్లు!

అప్పుడే ఒక నల్లకారు వీళ్ళందరికీ వార్నింగ్ — గా హారన్ మోగిస్తూ ఆ కాంపౌండ్‌లోకి వెళ్ళింది! నల్యం

# కథ అడ్డంతిరిగింది

రంగు పులే మాట్‌లోవున్న ఒక యువకుడు కారుదిగి మేడలోకివెళ్ళి కాస్సేపటికి బాల్కనీలో ఆమెపక్క నిలబడ్డాడు.

'అదిగో చూస్తున్నారా? అత నామె భర్త. ఆయన పెద్ద సర్జన్ హైద్రాబాద్‌లో! కావాలనే అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకోవడం కోసం ఈ పూర్లో ఈ మేడ కొన్నారు. అంతే తప్ప ఆచార్యులు వారు మనకి చెప్పినట్లుగా ఆమె విధవా కాదు! ఆమెని ఏ దయ్యమూ పట్టలేదు! డాక్టరుగారు చెప్పినట్లు ఆమెకి ఏజబ్బూ లేదు! అసలామె ఆ యువతో కొసం మాట్లాడమన్నా మాట్లాడలేదు! ఈ మేర రంగయ్య చెప్పినట్లు ఆమె ఇంట్లో అతనామె మెషెర్‌మెంట్లు తీసికోలేదు! అతను తీసికొన్న మెషర్‌మెంట్స్ ఆమె ఇంట్లోని సోఫాలవి!

'మరైతే నువ్వెందు కెళ్ళావు?' కసిగా అడిగాడు రంగయ్య.

'అవును! నేనూ మీ వలనే వెళ్ళాను! పెళ్ళాలు చచ్చిన మీ రంతా ఆమెని అంగడిలో మిఠాయిలా చూశారు! ఎగబడి తిందామనుకొన్నారు! కాని మీకు నిజానికి అంత సాహసంలేదు! దాన్తో మీ బుద్ధుల్లోని నీచమైన ఊహల్ని ఇలా ప్రచారం చేసికొని తృప్తిపడ్డారు. నేనామె నిజంగానే విధవ అనుకొని ఆమెని వివాహ మాడ్తానని చెప్పడానికి వెళ్ళాను.'

'ఆమె నవ్వుతూ తాను విధవని కాదని, తెల్లచీరా సింధూరం పెట్టుకోక పోవడం కేవలం తనకుసచ్చిన అలవాట్లని చెప్పింది!'

'ఆమె నిజంగా గొప్పది! మీరు తుచ్ఛమైన మనుష్యులు!'

ఇలా ఆ కుర్రాడిచేత మాటలు పడిచేసే దేమిలేక వాళ్ళందరిన వాళ్ళుపోయారు.

'ఈ కుర్రాడెవ్వడో గొప్పవాడిలా వున్నాడే' అన్నాడు బాల్కనీలోని భామతో ఆమె భర్త.

దానికామె పక్కున నవ్వింది.

'ఏమిటలా నవ్వుతావు?' అన్నాడాయన.

'అతను వచ్చి ఇంట్లో పోర్షన్ ఏదైనా వుంటే అద్దెకివ్వమని అడిగాడు.'

'మరినువ్వేం చెపావ్?'

'ఆ ఆచార్యులూ, డాక్టరూ, దర్జీ రోజూ తననిచూసి ఏం మాట్లాడు కొంటున్నారో చెప్తే పోర్షన్ ఇస్తానన్నాను. వెంటనే అతను వాళ్ళనుకొన్నవి అన్నవి అన్నీ చెప్పేశాడు!'

'నేను మనసంగతంతా చెప్పి మీరిప్పుడే కార్లో వస్తున్నసంగతి చెప్పేశాను!'

ఆ మాటల్ని విని అతను పెద్దగా నవ్వాడు!

అందర్నీ దుఃఖసాగరంలో ముంచినా రాజశేఖరానికి మాత్రం సంతృప్తి కలగలేదు! ఆ మేడపైది బాల్కనీలో ఆ సూట్‌లోని రోగ్, బహుశః తననిచూసే నవ్వుతుంటాడు:

— దామిట్ కథ అడ్డం తిరిగింది!

# డా॥ ఎం. ఎస్. కృష్ణన్



'జియాలజీ' లేక భూగర్భ శాస్త్రం, 'జియోఫిసిక్స్' లేక భూగర్భభౌతికశాస్త్రం— వీటి అభివృద్ధికి అపార కృషి చేసిన శాస్త్ర వేత్త. డా. ఎం. ఎస్. కృష్ణన్. ఈయనే భారత దేశం 'జియోలాజికల్ సర్వే'కి డయిరెక్టర్‌గా నియమితుడయిన మొట్టమొదటి భారతీయుడు. 1949 దాకా డయిరెక్టర్లంతా ఆంగ్లేయులే ఉండేవారు.

1963 లో డా. కృష్ణన్ జన్మదినోత్సవ సందర్భంగా 'ఇండయన్ జియోఫిసికల్ యూనియన్' వారు ఒక అభినందన గ్రంధాన్ని వెలువరించారు. అందులో సగం రచనలు విదేశ శాస్త్రజ్ఞులవే. దీనిని బట్టి డా. కృష్ణన్‌కి ప్రపంచం అంతటా ఎంత పేరుందో తెలుసుకోవచ్చు.

ఎం. ఎస్. కృష్ణన్ 1898 లో తంజావూరు జిల్లాలోని మహారాజపురంలో జన్మించారు. మదరాసు ప్రెసిడెన్సీ కాలేజీలో, ఎం. ఎ. తీసుకుని లండన్ ఇంపీరియల్ కాలేజి ఆఫ్ సయిన్స్‌లో పి. హెచ్.డి. తీసుకున్నారు. వారి పి. హెచ్. డి. డిగ్రి గుజరాత్‌లోని కథియవాడ్‌లోని శిలలకి సంబంధించిన పరిశోధనకి ఇచ్చారు. అతర్వాత ఆయన ఎన్నో రకాల పరిశోధనలు జరిపారు. కొన్ని ఆర్థికంగా ప్రాముఖ్యత కలవి, మరి కొన్ని, వైజ్ఞానికంగా ముఖ్యమయినవి.

1924 లో జియాలజిస్టుగా చేరిన డా. కృష్ణన్ 1949 లో 'జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా' డయిరెక్టరు అయ్యారు. 1955 లో భారతప్రభుత్వం సహజ సంపదలు—శాస్త్ర పరిశోధన మంత్రిత్వం శాఖ సంయుక్త కార్యదర్శి అయ్యారు. 1959 లో ధన్‌బాద్‌లోని 'ఇండియన్ స్కూల్ ఆఫ్ మయిన్స్ ఎండ్ అప్లయిడ్ జియాలజీ'కి డయిరక్టరు అయ్యారు. ఇంకా ఎన్నో పెద్ద పదవులని అలంకరించారు.

డా. కృష్ణన్ ఎన్నో రచనలు చేశారు. 1943 లో వెలువడిన ఆయన గ్రంథం 'జియాలజీ ఆఫ్ ఇండియా ఎండ్ బర్మా' నేటికీ అన్నిదేశాలలోనూ ప్రామాణిక గ్రంథంగా పరిగణింపబడుతోంది. రష్యన్, హిందీ భాషలలోకి తర్జుమా అయింది..

డా. కృష్ణన్‌కి లభించిన అంతర్జాతీయ సన్మానాలు అసంఖ్యమయినవి. ఆయన మాత్రం చాలా నిరాడంబరంగా ఉంటారు. ఉదార స్వభావం కలవారు. ఎందరో విద్యార్థులకి ఎన్నో విధాల వ్యక్తిగతంగా సహాయపడ్డారు. తన సహాయం అజ్ఞాతంగా ఉంచడం ఆయనకి అలవాటు.

—డా. ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి